చలివేంద్రాన్ని ప్రారంభించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : దర్శి గడియార స్తంభం సెంటర్లో శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల వేసవి తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చలివేంద్రాలు అవసరమని దర్శి పట్టణంలో అన్ని ప్రధాన సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూస వెంకటరెడ్డి బీసీ రెడ్డి అచ్చుయ్య గోపు ఎర్రయ్య ఎస్.కె అమీన్ భాష మోహన్, కొత్తపల్లి సర్పంచి బొట్టు రామారావు యాదవ్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందే భారత్ రైలుకు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో ఘనంగా ఆహ్వానం పలికి లాంఛనంగా పచ్చ జెండా ఊపుతున్న పట్టణ, పురపాలక అభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత. - విశాలాంధ్ర, ఒంగోలు

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు ఆదాయపన్ను శాఖ అధికారి కురుగుల్ల సిల్వాన్ రాజు స్నేహలత వారి కుమారుడు సువర్ణ రాజు జన్మదిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సిల్వాన్ రాజు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడతారని ఇలాగే సహాయం చేయటం ఎంతో ఆనందంగా ఉందని కుమారుడు జన్మదిన సందర్భంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కిన కోటేశ్వరరావు, సుబ్బయ్య, రిటైర్డ్ కార్పొరేషన్ బ్యాంక్ మేనేజర్ కొండయ్య, ఆత్మీయులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు మార్టిన్ లూథర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-కంభం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మార్టిన్ లూథర్‌కు ఈ నెల 9,10 తేదీలలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందింది. ఈ బ్రహ్మోత్సవాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో గిన్నిస్ ప్రపంచ రికార్డ్ లక్ష్యంగా 48 గంటలు నిరాటంకంగా దాదాపు 15 వందల మంది కవులు కళాకారులు పాల్గొననున్నట్లు మార్టిన్ లూథర్ తెలిపారు. ఈ ప్రాంతం నుండి ఆహ్వానాన్ని అందుకున్న మార్టిన్ లూథర్‌ను మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

గుంటి గంగ దేవాలయంలో అధినేతల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో వెలసి ఉన్న గుంటి గంగ దేవాలయంలో వైసిపి అధినేతలు హాజరై శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటి గంగ తిరుణాల మహోత్సవం సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ, దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, వారిని సంప్రదాయ బద్ధంగా దేవాలయంలోనికి ఆహ్వానించారు. తదుపరి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, ఐ.వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పి.మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, జి.మోషే, ఐవి సుబ్బారెడ్డి, మండల వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గర్భిణీలు తమ ఆరోగ్యం పట్ల బలవర్ధక మైన ఆహారం తీసుకోవాలని వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల ఈదర, ఉమామహేశ్వరపురం గ్రామాలలోని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. మధు శంకర్ మాట్లాడుతూ గర్భిణీలు అవగాహనతో ఆరోగ్యంపై జాగ్రత్తల పాటించాలన్నారు. 12 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు లోపు గల ఆడపిల్లలు రక్తహీనత గురించి తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ శిబిరంలో215 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే ఎంఎం సుభాని, సిహెచ్‌ఓలు జయశ్రీ, దీప్తి, డీఈఓ వెంకటప్రసాద్ ఏఎన్ఎం గౌస్ మున్నిసా, ఆశాలు పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటనను జయప్రదం చేయండి

మంత్రి సురేష్ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12వ తేదీన జిల్లాకు వస్తున్నందున ఆయన పర్యటనను విజయవంతం చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం మార్కాపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కాలేజీలో ఆయన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, స్థానిక శాసనసభ్యులు కె నాగార్జునరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షించారు. హెలి ప్యాడ్ కోసం ఎంపిక చేసిన స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని, బహిరంగ సభ నిర్వహించే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కాలేజీ మైదానాన్ని, వీటిని అనుసంధానం చేస్తున్న రోడ్డు మార్గాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలిం చారు. హెలిపాడ్ నుంచి సభా స్థలానికి ముఖ్యమంత్రి చేరుకొనే క్రమంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. హెలిపాడ్ సమీపంలో ఎత్తైన కరెంటు స్తంభాలను తాత్కాలికంగా తొలగించాలని ఆయన సూచించారు. దారి పొడవునా ప్రజలను ముఖ్యమంత్రి వీక్షించేలా, రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అర్జీలను స్వీకరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి చెప్పారు. సభా ప్రాంగణానికి వచ్చే వారికి అవసరమైన అల్పాహారం, తాగునీరు, వేసవి దృష్ట్యా మజ్జిగ అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ విషయంలో సమన్వయంతో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా వివిధ పనులు చేపట్టడానికి పలువురు జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. బందోబస్తు పరంగా ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా తీసుకుంటున్న చర్యలను, పోలీసు సిబ్బందిని మోహరిస్తున్న తీరును ఎస్పీ వివరించారు. కాగా పర్యటనను సమన్వయం చేస్తూ ప్రణాళిక ప్రకారం ఇది సాగేలా ముఖ్య మంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ ఐపీఎస్ అంకిత సురానా, పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్ద పీట : ఎమ్మెల్యే మద్దిశెట్టి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అమ్మఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారని అన్నారు. మహిళల రక్షణలో భాగంగా దిశ చట్టాన్ని అమలు చేస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారన్నారు. మహిళల జీవనోపాదుల మెరుగు కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఆదాయ అభివృద్ధిని పెంపొందించుకునేందుకు చిరు వ్యాపారాలు ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు. రుణమాఫీ ద్వారా వచ్చిన నగదుకు అదనంగా బ్యాంకు రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. జగనన్న తోడు పడక ద్వారా చిరు వ్యాపారాలు ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం సచివాలయంలో గ్రామ సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజలనుండి వచ్చిన సమస్య పరిష్కారం కాకుంటే అందుకు సరైన కారణాలను వారి కలిసి వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయలు మంజూరు కానందున తద్వారా చేపట్టే పనులకు ప్రతిపాదములు సిద్ధం చేయాలని అధికారుల ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానంద రెడ్డి. మండల సచివాలయం కన్వీనర్ మేడికొండ జయంతి. వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య. గ్రామ సర్పంచి వరగానీ బాల సుందర రావు, ఎంపీటీసీ దాసరి పెద్ద అంజయ్య, మండల వైసీపీ యువ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, పసుపు గళ్ళు సొసైటీ డైరెక్టర్ జిల్లెలముడి శివయ్య, పూరిమెట్ల సర్పంచ్ ఓగులూరి రామాంజి, ముళ్ళమూరు సొసైటీ మాజీ అధ్యక్షులు బద్రి వెంకటసుబ్బారెడ్డి, ఉల్లగల్లు సర్పంచి జన మాల నాగేంద్ర పిచ్చయ్య పాల్గొన్నారు.

గుంటి గంగ తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర-తాళ్లూరు : లక్షలాది మంది భక్తుల తాకిడితో అంగరంగ వైభవంగా శనివారం గుంటి గంగ తిరుణాల మహోత్సవం ప్రశాంత వాతావరణంలో జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి 11 విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయగా వాటిపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ, బుల్లితెర నటీ నటులు హాజరై తమ నట విన్యాసాలను శ్రోతల కొరకు ప్రదర్శించారు. వివిధ ప్రధాన పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభలపై ఆయా పార్టీల అధినేతలు హాజరై ప్రసంగించారు. దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ,తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర, దర్శి నియోజకవర్గ వైసిపి నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ వైసీపీ ప్రభలపై ప్రసంగించారు. దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ,తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ ప్రభలపై తెలుగుదేశం పార్టీ నాయకులు పమిడి రమేష్, నారపుశెట్టి పాపారావు తదితరులు హాజరై ప్రసంగిం చారు. జనసేన పార్టీ తరఫున వరి కూటి నాగరాజు అధినేతలు ప్రసంగించారు. గుంటి గంగ దేవాలయం వద్ద భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. అన్ని వర్గాలకు చెందిన అన్నదాన సత్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోగల సోమవర పాడు రెవెన్యూ పరిధిలో శనివారం జరుగుతున్న గుంటి గంగ తిరుణాల మహోత్సవం సందర్భంగా ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. క్షేత్రంలోని సోమా పుల్లయ్య పార్క్ వద్ద ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్సై బి ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వైద్యశాల ప్రధాన వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ ఇతర వైద్య బృందం వైద్య సిబ్బంది సహాయంతో తిరుణాల మహోత్సవంలో ప్రమాదాలు జరిగిన వారికి, ఆరోగ్యం సక్రమంగా లేకున్న వారికి, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ పుల్లయ్య కుమారులు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

120 మందికి ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని సక్కబొక్కలపాడు గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించరు. వీరికి రోటరీ క్లబ్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళ్ళజోళ్ళు అవసరమైన ఉచితంగా కళ్ళజోళ్ళు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దూళిపాల బులిరామయ్య మాట్లాడుతూ నేడు అనేక గ్రామాలలో వృద్ధులు కంటి సమస్యలతో బాధపడుతున్నారని అలాంటి వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొర్రపాటి కాజారావు, సెక్రెటరీ కుర్ర వెంకటరామయ్య, ఇంటూరి ఆంజనేయులు, జాస్తి సాంబశివరావు, కోటేశ్వరరావు,రవి అంకమ్మ చౌదరి, హుస్సేన్, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మా నమ్మకం, ధైర్యం నువ్వే జగన్ అంటూ ప్రజలతో కలిసి కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్లలో మా నమ్మకం ధైర్యం నువ్వే జగన్ అంటూ ఇంటింటికి తిరిగి తలుపులపై జగన్ బొమ్మను స్టిక్కర్లను అంటించారు ఈ సందరర్బగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలను మళ్లీ ఇవ్వాలన్న రాబోయే ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కొన్ని ప్రతిపక్ష పార్టీలు లేనిపోని నిందలు మోపుతూ జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేకపోతున్నారని రైతు, పేదల అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రిని నిందిస్తున్నారని ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారి పైన తప్పుడు ఆరోపణ చేయటం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామణ మహాలక్ష్మి, మాజీ జెడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, వైస్ ఎంపీపీలు భారతి, తాతపూడి మేరీ పుష్ప, కటిక కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మీ కుమారి, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, నియోజకవర్గ సర్పంచుల సంగం అధ్యక్షులు తాతపూడి సురేష్, జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, దాదా సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, తదితరుల పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్ అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్ల అంబేద్కర్ విగ్రహానికి ఏప్రిల్ 14వ తేదీ జరగనున్న జయంతి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దిశా దశ చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మరించుకోవడం జయంతిని నిర్వహించడం మన కర్తవ్యం అని అంటరానితనం విముక్తి కలిగించి భారత ప్రజలలో అంటరాని జాతి కూడా ప్రజలేనని ఎన్నో పోరాటాలు చేసి ఆయన కుటుంబాన్ని సైతం దళిత ప్రజల కోసం మరి ముఖ్యంగా భారత స్త్రీ సమాజం, హిందూ కోడ్ బిల్లు కోసం ఆయన న్యాయవాది పదవులు కూడా వదులుకున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ ఉన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు గోన బర్నబాస్, జేపీ రాజు, తగరం యేసు, టిడిపి ఎస్సీ నాయకులు గోన వెంకటయ్య, మల్లెల అంకయ్య, కుమ్మరి కుంట ఇజ్రాయిల్, మన్నేపల్లి మనోహర్, గోన దేవా, కోలా నరేష్, జాన్సన్, వేణు మొదలగువారు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీపీ అమూల్య

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నల్లగుంట్లలో ఈ నెల 8వ తేదీన గుడ్ ఫ్రైడే, ఈస్టర్ డేను పునస్కరించుకొని రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలను స్థానిక ఎంపీపీ కామూరి అమూల్య లాంఛనంగా ప్రారంభించారు. పోటీల్లో మొత్తము 6 జట్లు పాల్గొన్నాయి. మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోటీల విజేతల్లో ప్రథమ బహుమతి ఎర్రబాలెం గ్రామానికి చెందిన వెంకటగిరి హేమలత నాయుడు 30 వేల నగదును సొంతం చేసుకోగా, ద్వితీయ బహుమతి సిద్ధిమూర్తిపల్లి గ్రామానికి చెందిన మారాంరెడ్డి జయరాం రెడ్డి 20 వేల నగదును, తృతీయ బహుమతి నరసాపురం గ్రామానికి చెందిన ఎస్ఎంఎస్ బుచ్చా 10 వేల నగదును, నాలుగో బహుమతి ఇదమకల్లు గ్రామానికి చెందిన నుష్యం వెంకటేశ్వర్లు 5 వేలు నగదును, ఐదో బహుమతి ఎన్. బయనపల్లికి చెందిన జిల్లెల హరనాధరెడ్డి 3 వేల నగదును గెలుచుకున్నారు. ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇడమకల్లు సొసైటీ అధ్యక్షులు ఎదురు శ్రీనివాసరెడ్డిలు బహుమతి ప్రదానం చేశారు.

మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న

వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని బింగినపల్లి సచివాలయ పరిధిలో జరుగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా బింగినపల్లిలో గడప గడప తిరిగి జగనన్న ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను వారికి వివరించి, వారివైపు నుండి వారి అభిప్రాయం సేకరించిన పిదప వారు ఈ ప్రభుత్వం మీద పూర్తి సానుకూలత వ్యక్తిం చేశాము, మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాము అన్నాక, వారి పూర్తి ఇష్టంతో వారి మొబైల్ ఫోన్ పై మరియు వారి ఇంటి గోడపై జగనన్న చిత్రంతో కూడిన స్టిక్కర్ గృహ యజమానుల అంగీకారంతో అతిధించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ మండల వైస్ యంపిపి సామంతుల రవి కుమార్‌రెడ్డి ఆయనతో బింగినపల్లి సచివాలయ కన్వీనర్లు, గ్రుహసారధులు, వార్డు వాలంటీర్లు, వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

ఆవులమందలో మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కురిచేడు : మండల పరిధిలోని అవులమంద గ్రామంలో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఏపిడబ్ల్యుజేఎఫ్ నేతృత్వంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 400 మందికి పైగా ప్రజలు శిబిరంలో వైద్య సేవలు పొందారు. ఏపిడబ్ల్యుజేఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వీ బ్రహ్మంలు పర్య వేక్షణలో మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. కిమ్స్ హాస్పిటల్ కిడ్నీ వైద్య నిపుణులు జి. రమేష్ బాబు, గుండె వైద్య నిపునులు కె. శ్రీధర్ బాబు, గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య నిపుణులు జగదీశ్వర్‌రెడ్డి, సాధారణ వైద్య నిపుణులు రామాంజ నేయులు, స్త్రీల వ్యాధుల వైద్య నిపుణులు సృజని, వైద్య సిబ్బంది కలిసి ప్రజలకు ఉచితంగా సేవలందించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంపై ఆవులమంద గ్రామ పెద్దలు, ప్రజలు కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏపిడబ్ల్యుజేఎఫ్, గ్రామ పెద్దల సహకారంలో వైద్య శిబిరం విజయవంతంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మారుమాల ప్రాంత గ్రామంలో కార్పొరేట్ తరహా వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య సేవలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు మంచి నీరు, మజ్జిగతో పాటు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

SRI CHAITANYA COOLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E Bangalore, Affiliated to A.N.U, Guntur, A.P)
Ongole Road, (vi), Podili Prakasam (Dt) – 523240
Email: sccepodili@gmail.com

(Admissions Notification for B.Ed. "A" & "B" Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/left Over seats (Spot Admissions) for the Academic Year 2022-2023

Category A Seats 75 & EWS-10
Category B Seats 25

Total Vacancies 110

Apply along with relevant certificates copies should submit in the college Office on any Working day by Online in College Website/Post/mail on or before 08-04-2023 for Selection of Candidates.
Note: Preference will be given to the A.P State Candidates and left Over Seats Will be allotted to the Other State Candidates.

CELL NO: 9440266134, 9966958494
Secretary & Correspondent

దేశ ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్లకు దోచిపెడుతున్న నరేంద్ర మోదీ

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-దర్శి : దేశ ఆర్థిక వ్యవస్థను నరేంద్ర మోదీ కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. శనివారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ (సీపీఐ కార్యాలయంలో) సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముండ్లమూరు మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం విధ్వంసకర రాజకీయాలు అను సరిస్తున్నదని ఆయన మండి పడ్డారు. దేశంలో నరేంద్ర మోడీ మతాన్ని రెచ్చగొట్టే రాజకీయాలు నడుపుతున్నారని అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని విధ్వంసం చేయడం, లౌకికవాదాన్ని నీరు గార్చడం, భారతదేశ స్వరూపాన్ని మార్చ దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్ర పన్నుతున్నా రని ఆయన తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ వ్యక్తులకు, పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టి భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ఆయాంలో సుమారు 600 లక్షల కోట్లు అప్పు చేశాడని అన్నారు. భారతదేశ వ్యవస్థ అంతా కార్పొరేట్ వ్యక్తులైన అదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆయన మండిపడ్డారు. అదాని చేసే వ్యాపారమంతా నరేంద్ర మోడీ చేయిస్తున్నారని ఆయన అన్నారు. 2014 ముందు భారత దేశ ప్రజలకు తెలియని అధాని ఈరోజు ప్రపంచ కుబేరులలో రెండవ స్థానంలో ఉండటానికి కారణం నరేంద్ర మోడీ అని అన్నారు. భారతదేశంలో అధాని దొంగ సూట్ కేస్ కంపెనీలు ఏర్పాటు చేసి, ఆకంపెనీల పేరుతో బ్యాంకులలో లూటీ చేసి లక్షల కోట్లు, దేశ ఆర్థిక వ్యవస్థను దోచుకుంటున్న దేశ ప్రధాని నోరుమెదపటం లేదని ఆయన అన్నారు. దేశ ప్రధాని కర్ణాటక ఎన్నికలకు లక్షల కోట్ల రూపాయలు భారత ప్రభుత్వం నుంచి చేరవేస్తున్నాడని అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశాన్ని దోచుకుంటుంటే మరోపక్క మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ వేసిన ఎమ్మెల్యేలను కనుక్కొని రెండు రోజులలో పార్టీ నుంచి సస్పెండ్ చేసిన జగన్, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న సొంత బాబాయిని చంపిన వారిని ఎందుకు పట్టుకోలేక పోయాడని ఆయన విమర్శించారు. ఈ నెల 14వ తేదీ నుండి ఇంటింటికి సీపీఐ కార్యక్రమం, ప్రచార జాత ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు బి వీరాంజనేయులు, దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోట శెట్టి హనుమంతరావు, కూరేటి బాలయ్య,దొనకొండ మండల కార్యదర్శి సిహెచ్ గురుమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సిపిఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, వెలుగోటి వెంకటేశ్వర్లు, కల్లూరి చిన్న ఆంజనేయులు, బచ్చలకూర మరియదాసు, సిహెచ్ అరుణ, కాశయ్య, అంజమ్మ, సిపిఐ దర్శి నియోజకవర్గ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 నుంచి మోదీ, జగన్ పాలనపై ప్రచార యుద్ధం

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్ని చైతన్యం చేసేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 నుంచి 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సిపిఐ, సిపిఎం ప్రచారయుదం చేయనుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. శనివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో కనిగిరి నియోజకవర్గ సమితి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవినీతిపరులకు అడుగులకు మడుగులెత్తుతుందని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ 9 ఏళ్ళ పాలనలో కార్పొరేట్ శక్తుల సంపదను ఇబ్బడి ముబ్బడిగా పెంచారని విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, పోలవరం ప్రాజెక్టు నిధులు, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, రామాయపట్నం పోర్టు నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ వంటి హామీలు అమలు చేయాలని విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి ఎన్ని సార్లు వెళ్లిన రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక వినతిపత్రం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సాయి కార్యదర్శులు షేక్ గులాబ్ హుస్సేన్, వజ్రాల సుబ్బారావు కార్యదర్శులు జిపి రామారావు, పి.ప్రభాకర్, ఎస్కెవై పెద్ద మస్తాన్, బృంగి సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా సంఘం నాయకులు జిపి గాయత్రి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ నాయకులు పుట్ట సుబ్బారావు, ఏఐటియుసి నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సయ్యద్ మౌలాలి, వెంకటేశ్వర్లు మీరావలి, పి మస్తాన్రావు, ఆకుల మోహన్‌రావు, వెంకటేశ్వర్లు తిరుపాలు ఇరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మంగమ్మ తల్లిని దర్శించుకున్న తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని శ్రీ మంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా హెచ్ఎంపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వారి దంపతులు రజిని శ్రీ మంగమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొని కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మరియు మన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని స్వామివారిని ఏడుకోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరుపతిరెడ్డి, రజినీలను శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, మోటార్ బైక్ ఢీకొని విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని చింతల సమీపంలో శనివారం జరిగింది. అందిన సమాచారం కొరకు చింతల ఆశ్రమ పాఠశాల చదువుతున్న భూమని రవీంద్ర 16 సంవత్సరాలు. టెన్త్ క్లాస్ పరీక్ష రాసి, ఇంటికి వచ్చి, మరల తిరిగి దోర్నాల వచ్చి చింతల వెళ్తుండగా, శ్రీశైలం నుండి పొన్నూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొనడంతో రవీంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భూముల రవీంద్రది కొర్రపోలు గ్రామం, సమాచార అందిన వెంటనే దోర్నాల ఎస్సై శ్రీనివాసరావు సంఘటన స్థలానికి వెళ్లి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి

టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని బలిజపాలెంలో ఓట్లు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకొని నారా చంద్రబాబునాయుడుకి కానుకగా ఇచ్చేందుకు మన అందరం కష్టించి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకరరావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, (పెట్రోల్ బంక్) దేవరపు మాల్యాద్రి, ఐటిడిపి నాయకులు కోటపాటి రాము, స్థానిక గ్రామ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

సచివాలయం-1లో జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండలోని సచివాలయం-1లో జగనన్నే మా నమ్మకం జగనన్న మా భవిష్యత్తు జగనన్నఅనే కార్యక్రమాన్ని శనివారం మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, సచివాలయం కన్వీనర్ డివి సుబ్బారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు వినోద్, వార్డ్ మెంబర్ కోటేశ్వరావు, మంటి విజయ్, సచివాలయం కన్వీనర్ భారతి, వాలంటరీ మహేంద్రవర్మ, సీనియర్ నాయకులు షేక్ సలీం బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు కట్ట బాబు, కట్ట నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీటీసీ ప్రతినిధి సోమిశెట్టి సురేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రతి ఇంట సంక్షేమ ఫలాలు..ఘనత సీఎం జగన్‌దే

కనిగిరి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలోని ప్రతి ఇంట సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కనిగిరి సభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక సి.ఎస్. పురం రోడ్డులో మా నమ్మకం నీవే జగనన్న, జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంను బుర్ర మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరముల పరిపాలనలో ప్రజలకు అందిన సంక్షేమం, గత తెలుగుదేశం ప్రభుత్వంలో వైఫల్యాలు గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటా సంక్షేమం అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ఫోటో ఉన్న స్టిక్కర్ను ఇంటి గోడలపై బుర్ర మధుసూదన్ యాదవ్ అంటించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ రషీద్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి మంచికంటి మధు షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ద్వంద్వ వైఖరి వల్ల ఉద్యోగుల సమస్యలు జఠిలం

వినుకొండ రాజారావు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మేమే భరోసాఅని జబ్బలు చరుస్తున్నటువంటి నాయకుల ద్వంద్వ వైఖరి వల్ల సమస్యలు జఠిలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అన్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య దూరం పెరుగుతూ ఉన్నదని ఉద్యోగ సంఘాల నాయకుల ద్వంద్వ విధానం వల్ల, కాంటాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, మరియు ఉద్యోగుల కు రావలసి నటు వంటి రాయితీలు రాకుండా పోతున్నాయని, అయితే అంతిమంగా ప్రభుత్వమే ఉద్యోగులకు రావలసిన టువంటి రాయితీలు భరోసా కల్పిస్తుందని అయితే ఇప్పటికైనా నాయకులకు ఉద్యోగ సంక్షేమమే లక్ష్యం గాఉండాలని నేడు బేస్తవారిపేట లో విలేకరుల సమావేశంలో స్పష్టం చేసారు. జిల్లా నాయకులు నాగిరెడ్డి రంగస్వామిరెడ్డి, జి.వి ప్రసాద్, అనురాధ, కృష్ణ మోహన్, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - మార్టూరు : రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో శనివారం బాలిక లకు పౌష్టికాహారం పంపిణీ జరిగింది. మండలంలోని రాజుపాలెం గ్రామం నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 40 మంది బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేసి వారు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కే కాజారావు మాజీ అధ్యక్షులు ఇంటూరి ఆంజనేయులు జాస్తి సాంబశివరావు కోటేశ్వరరావు అనురాధ రావి అంకమ్మచౌదరి ఖాజా హుస్సేన్ చెరుకూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నార్తులకు అండగా పద్మ భాస్కర్ ఫౌండేషన్

విశాలాంధ్ర - చీరాల : పద్మ భాస్కర్ ఫౌండేషన్ తరపున ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నామని, అన్ని దానా లలో అన్నదానం గొప్పదని పద్మ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ అన్నారు. శనివారం 31వ వార్డ్ రోశయ్య కాలనీలో ఘంటా పద్మావతి అన్నదాన కార క్రమం నిర్వహించారు. ఘంటా అనిల్ మాట్లాడుతూ మేము చేస్తున్న సేవాకార్యక్రమాలు చూసి ఆకర్షితులై నన్నపనేని వెంకటసుబ్బరావు సతీమణి ఇందిరా దేవి స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. చీరాల ప్రాంతంలోని పేదలను గుర్తించి అన్నదానం నిర్వహించడం తనకు ఆత్మ సంతృప్తినిచ్చి ందని, నాకు సహకరిస్తున్న మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కుసుమ కుమారి,31వ వార్డు కౌన్సిలర్ సల్లూరు సత్యానందం,రోశయ్య కాలనీ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావ్

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం పార్టీ మార్టూరు మండలం ప్రధాన కార్యదర్శిగా మార్టూరు నేతాజీనగర్‌కు చెందిన గొట్టిపాటి వెంకట్రావ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్య క్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంక ట్రావ్ నియామకాన్ని అందజేశారు. వెంకట్రావ్ గతంలో మార్టూరు 19 వ వార్డ్ మెంబర్‌గా పని చేశారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీల కంగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఈనెల 14న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంకొల్లు మండల కేంద్రంలో నిర్వహించే జై భీమ్ జై తెలుగుదేశం సభకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు గ్రామ గ్రామాన సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు నలపనేని రంగయ్య చౌదరి, రాయపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కే వంశీ కృష్ణ కోయ సతీష్ బోయపాటి సాంబశివరావు, బత్తుల కోటేశ్వరరావు ఈరపనేని వాసు పత్తిపాటి వేణు బాబు సోమేపల్లి బాబు నిమ్మల సాంబశివరావు పాల్గొన్నారు.

మంగమ్మతల్లిని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని శ్రీ మంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా కనిగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులందరు కలచి శ్రీ మంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని కనిగిరి నియోజకవర్గ ప్రజలు, హనుమంతునిపాడు మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రాబోయే 2024 ఎన్నికల్లో మన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని స్వామివారిని ఏడుకోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించీ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య,గంటా శ్రీనివాసులు రెడ్డి(రైల్వేకాంట్రాక్టర్) (బెంగళూరు) ఆర్.టి.ఆర్, బ్రహ్మంగౌడ్, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, ముప్వా రంగసాయి యాదవ్, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య,కూడలి దశరథ,యలనాటి చిన కోటయ్య,పెంచికల రామకృష్ణ, బాల నారాయణ యాదవ్, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, బలసాని కోటయ్య,ఎస్వీ.ఆర్, మోరా శశికాంత్ రెడ్డి, సూరపురెడ్డి గోపాల్ రెడ్డి, టి.వీరనారాయణ రెడ్డి,కావేటి శేషయ్య,పెన్నా గురవయ్య, చావలి వెంకటేశ్వర్లు,పెన్నా నాగరాజు, షేక్ గురుస్వామి, షబీర్,దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాసేపోగు యర్రయ్య, మరియు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మంగమ్మ తల్లిని దర్శించుకున్న దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ లోని శ్రీ మంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా శనివారం హెచ్ఎంపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ శ్రీ మంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ఏడుకోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జడ్పీటీసీ దద్దాల నారాయణకు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న సంస్కృతిక కార్యక్రమంలో దద్దాల నారాయణ పాల్గొని వారు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. కాబట్టి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ వివరించారు. అలానే 2024 సంవత్సరంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దద్దాల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందనవనం ఎంపీటీసీ నారాయణస్వామి, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంగమ్మ తల్లిని దర్శించుకున్న చింతలచెరువు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని శ్రీ మంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శ్రీ మంగమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అర్చకులు చింతలచెరువు సత్యనారాయణకు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కనిగిరి అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి యువనేత మూలేగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, రామ్ సత్యంరెడ్డి, తమ్మినేని ఫణీంద్ర, మరియు పామూరు మండల వైఎస్సార్ సీపీ నాయకులు అంబటి కొండారెడ్డి, చంద్రమోహన్, రమణయ్య, మరియు తదితర వైసిపి నాయకులు జరిగింది.

ఉద్యోగ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమిస్తాం..

విశాలాంధ్ర - బాపట్ల : ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారించేంత వరకు ఉద్యమిస్తామని ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ సి.హెచ్ సురేష్ బాబు తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నల్లకండువాలతో శనివారం నిరసన తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిన రెండో విడత ఉద్యమ కార్యచరణలో భాగంగా తాలూకా కార్యాలయ ఆవరణల నుండు బస్టాండ్ మెయిన్ రోడ్‌లలో నల్ల బ్యాడ్జీలు నల్ల కండువాలు ధరించి ఉద్యోగుల డిమాండ్లుతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ దారులకు 1వ తేదీని జీతాలు పెన్షన్లు చెల్లించాలన్నారు.

క్రీస్తు కొరకు పరుగు...సువార్త ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : క్రీస్తు కొరకు పరుగు అనే సువార్త కార్యక్రమాన్ని ప్రతి ఏడాది పాస్టర్ ఏపీడబ్ల్యు కోల్, జాన్సన్, జాన్‌వెస్లీ ఆధ్వర్యంలో అన్ని డినామినేషన్ల క్రైస్తవ సోదర సోదరీ మణులతో కలసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం స్థానిక ఇండియన్ గ్యాస్ గోడం వద్ద నుండి విజయలక్ష్మి పురం ఎల్ఈఎఫ్ చర్చి మీదగా, ఇస్లాంపేట, దగ్గుమల్లివారిపాలెం, కొత్తపేట, హయ్యర్‌నగర్, విలియం బూత్ కాలేజీ వరకు క్రీస్తు కొరకు పరుగు కార్యక్రమాన్ని క్రైస్తవ ఆధ్యాత్మిక, పాటలతోనూ వాక్యాలతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద క్రీస్తు ప్రబోధాలను ప్రకటించి పాత బస్టాండ్ మీదుగా, చీలు రోడ్డు, ఆర్ట్స్ కాలేజీ నుండి ఏబీఎమ్ చర్చి వరకు ర్యాలీ సాగింది.

ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రైస్తవ సోదరులతో కలిసి ఈ రీతిగా మానవాళి పాపమును నిమిత్తమే ప్రభువైన ఏసుక్రీస్తు సిలువలో రక్తం కార్చి చేసిన ప్రాణ త్యాగమును గురించిన సత్యమును బోధించి సమాజంలో విలువలు కలిగిన మానవత్వాన్ని చాటడమే ఈ కార్యక్రమ లక్ష్యం అని పేర్కొన్నారు. అన్ని సంఘాల నుండి వచ్చిన దైవజనులకు, యూత్‌కు, సండే స్కూల్ చిన్నారులకు, సౌండ్ సిస్టం, కీబోర్డు ప్లేయర్ బ్రదర్ బెన్నీ బృందానికి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు మల్లెల సుధాకర్, విలియంబు జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ కెప్టెన్ కే డేవిడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దాసరి శ్యాం లివింగ్ సన్, మేకతోటి విజయ పాల్, మని భూషణ్, సుందర్, అంబేద్కర్ కాలనీ, ప్రసాద్, ప్రకాష్, పాస్టర్ సన్ బాబు, పాస్టర్ పీటర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు -జగన్నన్నే మా నమ్మకం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కొమరోలు : జగనన్నే మా భవిష్యత్తు' పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసే భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం కొమరోలు పట్టణంలోని ఏర్పాటు చేసిన జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని ప్రారంభించి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే భారీ సర్వే కార్యక్రమంగా దీన్ని ఈరోజు నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మొదలై ఈనెల 20 వరకు కొనసాగుతోందన్నారు. ప్రతీ ఇంటి గడపకు ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికులుగా, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తారన్నారు. గృహసారథులు ఇంటింటికీ వెళ్తారు. దాదాపు 7 లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1 కోటి 60 లక్షల ఇళ్లను ఈ 14 రోజుల్లో సందర్శిస్తారన్నారు. దాదాపు ఐదుకోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిసి 'మమ్మల్ని మా జగనన్న పంపారు. మీతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, ప్రభుత్వ పనితీరుపై మీ అభిప్రాయాల్ని తెలుసుకునేందుకు వచ్చాం..' అని ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ విధంగా అన్ని కులాలు, మతాలకు చెందిన వారితోపాటు రాజకీయంగా భిన్నాభి ప్రాయాలు కలిగిన కుటుంబాలు కూడా ఉంటాయన్నారు. అధికారంలో ఉన్న ఒక పార్టీ తరపున అన్ని ఇళ్లకు నేరుగా మా సైనికులు వెళ్తారన్నారు. ఒక ఇంటికి వెళ్లినప్పుడు 'మీకు మా ప్రభుత్వం ద్వారా ఏమేమి అందాయి..? గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ఏం గమనించారు..?' అని అడిగే సాహసోపేతమైన మెసేజ్‌ను జగన్‌మోహన్‌రెడ్డి గారి ఇంటింటికీ వినిపించి, ప్రజల నుంచి వచ్చే మెసేజ్‌ను స్వీకరించి.. వారి మద్దతుకోరి.. వారి మద్దతు తీసుకుని మరో ఇంటికి వెళ్తామన్నారు. ఇంతటి సాహసోపేతమైన భారీ కార్యక్రమాన్ని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వమే చేయగలుగుతుందంటే స్వాతంత్ర్యానంతరం పూర్తి పార దర్శకంగా, మనం ఏదైతే మాట్లాడతామో.. దాన్నే ఆచరించా లనే సిద్ధాంతంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ముందుకెళ్తుందని గర్వంగా చెబుతున్నామన్నారు. అర్హత ప్రమాణాల్లో పేదలను ఎక్కువగా చేరుస్తూ వారి సాధికారత దిశగా సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైస్సార్ సీపీ పాలనను పోల్చి చెప్పే కరపత్రాలు అందిస్తామన్నారు. మద్దతు తెలిపిన వారికి డోర్, మొబైల్ స్టిక్కర్లు ఇవ్వబడుతాయన్నారు. అనంతరం 8296082960 నంబర్‌కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరతా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బంగారు.శీనయ్య, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సారె వెంకటనాయుడు, వైస్సార్ సీపీ నాయకులు నాదెళ్ల. చిన్న సుబ్బారాయుడు, బోయిళ్ళ. జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాదం. వేణుగోపాల్, బంగారు. విశ్వరూపం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ హోదాలో ఉన్న వైసీపీ నాయకులు, వైసీపీ నాయకులు, వైసీపీ అనుబంధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్ సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.